# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 23-11-2015**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 26వ తేదిన ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన టిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కొందరు పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును ఈ రోజు క్యాంప్ ఆఫీసులో కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో రాజ్యసభ సభ్యుడు శ్రీ కె.కేశవరావు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎ.పి. జితేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ బి. వినోద్‌కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు శ్రీ బూర నర్సయ్య గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు శ్రీ బాల్క సుమన్ ఉన్నారు.

రాష్ట్రానికి చెందిన వివిధ సమస్యలను పార్లమెంట్ ఉభయ సభల్లో లేవనెత్తి వాటిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన విషయంలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్లమెంట్ సభ్యులకు ముఖ్యమంత్రి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. హైకోర్టు విభజన, రాష్ట్రానికి చెందిన జాతీయ రహదారుల విషయాలు, ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించడం లాంటి పలు అంశాలను ఉభయ సభల్లో ప్రస్తావించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**